# వంకరనవ్వు అల్లమ్మరబ్బు

"అమ్మ బాబోయ్ వీడు వచ్చేస్తున్నాడు, వంకర నవ్వుతో" ఆ తల్లి భయపడి పోయింది. మామూలుగా నవ్వితే ఫర్వాలేదు. అది వంకర నవ్వు అయితే యేదో తుంటరి పని చేశాడన్నమాటే!

రేగిపోయిన జుట్టును ముంచేతితో సవరించుకుంటూ చీర చెంగుతో నొసటి మీద చెమటను తుడుచుకుంటూ చిన్ని కృష్ణుని భంగిమలో వస్తున్న తన మూడేళ్ళ కొడుకుని చూసి పార్వతి "రాజూ! ఏమిరా బాబూ, ఏమి చేసుకొచ్చావు?" వాడి వంకర నవ్వు మళ్ళీ!

డాక్టర్ విప్పర్తి ప్రణవ మూర్తి

చంద్రావతి వాళ్ళింటికి వెళ్ళిన నాడు, తను చెప్పనే చెప్పింది. సామానంతా కొత్త ఎత్తులో వీడికి అందకుండా సర్దుకోమని, వాళ్ళయినా ఎన్నని సర్దుకుంటారు? అలా చూస్తూండగానే కుర్చీలెక్కి బెంచీలెక్కి అలమారలోని గాజు సామానంతా పగులగొట్టాడు. అలా ఎన్నిసార్లు. ఇక ఎవరింటికి వెళ్ళటం మానుకొంది. నాల్గు బాదుదామని దగ్గరకు వెళ్ళేసరికి ఆ వంకర నవ్వు. వాడు అలా నవ్వితే ఆ తల్లి యిక వాడిని కొట్టలేదు.


పొయ్యిమీద కూరను అలా వదిలేసి, పెరట్లోకి పరిగెత్తింది పార్వతి. ఒకటిన్నర సంవత్సరాల చిట్టితల్లి గుక్కపట్టి తిప్పుకోకుండా ఏడుస్తూంటే ఐదేళ్ళ రమ దాన్ని పొట్టమీద తట్టుతూ ఓదారుస్తుంది. సరిగ్గా వూహ తెలియని యీ ముగ్గురి పిల్లల్తో సతమతమౌతుంది పార్వతి. అరగంట యింది, వాళ్ళకి స్నానాలు చేసి ముస్తాబు చేసి, చాపవేసి పెరట్లో ఆడుకోమని చెప్పి.

"అమ్మా! రాజా కూర్చున్న చెల్లిని జుట్టు పట్టుకుని తోసేసాడమ్మా!" చంటిపిల్ల గుక్కపెట్టి ఏడుస్తూ ఉంది.

"లేదమ్మా, చెల్లి... చాలాసేపు కూచుంది గదా... నడుం నొప్పెడుతుందని పడుకోబెట్టాను.' సావధానంగా చెప్పాడు, వంకర నవ్వు విసురుతూ, రాజు.

"నీ మొఖం, అలాగేనా పడుకోబెట్టేది పిల్లను నముదాయించి" అని కసిరింది పార్వతి. నడుం నొప్పితో కాళ్ళు పడిపోయి మంచం పట్టిన ముసలి తండ్రికి ఎదురుగా గదిలో చాప వేసి పిల్లల్ని కూర్చో బెట్టింది... పార్వతి.

"పిల్లల్ని నేను చూస్తాలే అమ్మా, నీవెళ్ళి పని చూసుకో" అంది రమ. వంట గదిలోకి వెళ్ళేసరికి పొయ్యిమీద కూర మాడి బొగ్గయింది ఏం



చేస్తుంది పార్వతి?

* * * *

రాత్రి తొమ్మిది గంటలకు శంకర్ హెచ్.ఎమ్.వి. రేడియో పిక్ అప్ గ్రామ ఫోనుతో దిగాడు. "ఎలక్ట్రీషియన్ వాటిని బిగించి" 'బాబి, నాగిన్' రికార్డుల పాటలు వినిపించాడు. పిల్లలంతా కేరింతలతో గంతులు వేస్తూ ఆడుకున్నారు. భోజనం అవగానే ఇక వూరుకోలేక శంకర్ నాలుగిళ్ళ యివతలున్న తన స్నేహితుడ్ని తీసుకొచ్చి పాటలు వినమన్నాడు.

బొంబాయి స్వీట్లూ, మిక్చరు ప్లేట్లో యిచ్చాడు. "చాలా బాగున్నది శంకర్ నీ సెట్టు" "త్వరలో నేను కూడా వొకటి కొనాలి."

"కొనేయ్ మరి" "ఇదిగో యిది కూడా నీకే". ఫ్రిజ్‌లోని కోకా కోలా టిన్నొకటి యిచ్చాడు.

"దీన్నెక్కడ సంపాదించావ్?" ఆనందంగా తాగుతూ అన్నాడు స్నేహితుడు. రాజు నెమ్మదిగా కోకాకోలా తాగుతున్న స్నేహితుడి ఎదురుగా నుంచుని "ఛీ! 'అక్కి'! నీవు 'అక్కి' తాగుతున్నావు" అన్నాడు వంకర నవ్వుతూ!

కోకాకోలా తాగుతూనే ఏమిటి అన్నట్లు చూసాడు స్నేహితుడు.

తటాలున తలుపు చాటున వున్న పార్వతీ రాజుని జబ్బ పట్టుకొని అవతలి గదిలోకి లాక్కుపోయింది.


నీరుడుని వాడు తన భాషలో 'అక్కి' అంటాడు.

ఎప్పో కొత్త పదాల్ని యీ విధంగా వాడు సృష్టించాడు. కోకాకోలా డబ్బాల్నీ రెండు రోజుల క్రితం తెచ్చిన నాడు..." నాండీ నాన్నగార్ని (షార్టుకట్) నాకూ కావాలి కోకాకోలా" అడిగాడు. "ఛీ అది నీకు కాదురా అది అక్కి! నీవు తాగ కూడదు" ఎక్కడ తాగేస్తాడో అని వాళ్ళ నాన్న చెప్పాడు.

"ఏమిటా మీవాడంటున్నాడు?"

అబ్బే యేమీ లేదురా, పెట్టే అల్లరి వెధవ. మరి నీవెపుడు కొంటావు ఈ సెట్టుని" మాట మార్చేసాడు శంకర్.

* * * *





తెల్లవారింది, ఆ రోజు ఆదివారం. తండ్రికి యిష్టమని హోటల్ నుండి పెసరట్టు ఉప్మా తెప్పించింది పార్వతి.

"అయ్యో! రాజు యింకా లేవలేదు. వాడొచ్చినా పెట్టొద్దు, వాడికి అరగదు" అని జాగ్రత్త చెప్పి వంట గదిలోకి వెళ్ళింది పార్వతి.

పది నిముషాలు కాలేదు. రాజు వంట గదిలోకి ప్రత్యక్షమయ్యాడు వంకర నవ్వుతో. "అమ్మ భడవ! ఏమో చేసే సాడు వీడు" అను కునేలోగా.

"అమ్మా... అమ్మా..." గట్టిగా పిలుస్తున్నాడు. తండ్రి కాఫీ గ్లాసు తీసుకొని, వెనకనే రాజు కూడా వచ్చాడు.

"వీడు చూసావా అమ్మా! వాసన వచ్చేసింది పరుగెట్టు కొచ్చేసాడు. వీడు అడుగుతే పెట్టకుండా ఎలా వుంటాను? స్వీటు ప్లేటు తెచ్చుకో బాబు, నీకు కొంచెము యిస్తాను అన్నా" "వీడేమన్నాడో తెలుసా."

నోరు తెరుచుకు వింటూ ఉంది పార్వతి.

"తొందరగా నోట్లో పెట్టరా ముద్దా! అని నన్ను గదమాయించేసాడమ్మా" తాత పగలబడి నవ్వు. రాజు వంకర నవ్వు! పార్వతీకి నవ్వొచ్చింది. "వీడికి తెలివి తేటలు ఎక్కువైపోతున్నాయి. అనుకొంటూ భర్తకు కాఫీ యిచ్చేందుకు వెళ్ళిపోయింది.

ఆదివారం సాయంకాలం బీచ్ ప్రోగ్రాము. ముగ్గురు పిల్లలూ పార్వతీతో రిక్షాలో తాపీగా బయలుదేరాడు శంకర్. రోడ్డుమీద రాజుగాడి రన్నింగ్ కామెంట్రీ" పంది పిల్లలివిగో, కుక్క పిల్లలివిగో" వేటిని చూసినా వాడికి ఆనందమే. తండ్రి మెడపట్టి లాగి.

...రోడ్డు ప్రక్కన పడివున్న టెలిఫోను స్తంభాన్ని చూపిస్తూ "నాండీ! పెద్ద థర్మామీటరదిగో" దాన్ని వీడు మొన్న జ్వరం

వచ్చిననాడు డాక్టరుగారి దగ్గర చూసాడు.

"ఓరి వెధవా! బాగానే పోల్చావే!"

"సాండీ కోకాకోలా కూస్తుంది" ఎక్కడో కోకిల కూస్తుంది. కోకాకోలా అంటే వాడికి అంత అభిమానమేమో, కోకిలనలా పిలుస్తాడు. చాలా వరకు స్పష్టంగానే పలుకుతాడు. వక్క సింహానికి తప్ప! సింహం అనమంటే మాత్రం సిప్పం అంటాడు.

బీచ్ చేరేసరికి బాగా చల్లబడింది. సముద్రపు గాలి హోరుగా వస్తోంది. పిల్లలు గంతులేస్తూ, పరిగెడుతూ, చెడుగుడు ఆడుతూ, పూచిక పుల్లలతోను, నత్త గుల్లలతోనూ ఆడుతున్నారు. కుక్క పిల్లలతో పరుగెడుతున్న వారు కొంతమంది, పెద్దలు తీరికగా ఇసుకలో కూర్చొని కబుర్లాడుతున్నారు. రెపరెపలాడే రంగు రంగుల పైటలతో తరుణులు, ఎన్నెన్నో ఫాషన్లు చేసుకొచ్చిన ప్రౌఢలు, అన్ని తరగతుల వారూ, అన్ని వయసుల వారూ ఎంతోమంది చేరారు.

బుడగలు, పల్లీలు, ఐస్ క్రీమ్‌లు అమ్మేవాళ్లు చుట్టూ తిరుగుతున్నారు. పార్వతి చిట్టి తల్లిని ఎత్తుకుంది. చెంగు పట్టుకొని రమ, రాజుని గట్టిగా పట్టుకొని శంకర్ మరగలతో ఉవ్వెత్తుగా వస్తున్న అలల్ని చూస్తూ నెమ్మదిగా నడుస్తున్నారు. మెరుపులాగా రాజు తండ్రి చేయిని విదిలించుకొని సముద్రం వైపు పరిగెట్టాడు. శంకర్ వెంటనే పరిగెట్టినా వాడిని అందుకోలేక పోయాడు.

అప్పుడే ముందుకు వచ్చిన అల రాజుని చూస్తూండగానే క్రిందికి పడేసి లోపలికి లాక్కుపోయింది. నీళ్ళలో రాజు కనపడ లేదు.

శంకర్‌కు ఏమి చేయాలో తోచలేదు. నీళ్లలో ముందుకు నడవలేకపోయాడు. చతికిల బడిపోయాడు. చుట్టూ ఉన్న వారికి ఏమి జరిగిందో కూడా తెలియ లేదు.

పది నిముషాలు గడిచాయి. యాధృచ్ఛికంగా మరొక పెద్ద అల రాజుని ద్రొర్లించుకుంటూ ఇసకలో వదిలి పోయింది. శంకర్ వాడిని పొడి ఇసకమీదకు తీసుకొచ్చి వెల్లకిలా పడుకోబెట్టి, పొట్ట నొక్కి ముక్కునుండి, నోటి నుండి నీరు పోయేట్లు చేసాడు.

పది నిముషాలలో ఊపిరి సలపడంతో రాజు కళ్ళు తెరచి "నీళ్ళు ఉప్పుగా ఉన్నాయినాండీ" అన్నాడు వంకర నవ్వుతో.

వాడిని ఎత్తుకొని, గట్టిగా గుండెకద్దుకుని "ఎందుకురా వెధవా అలా వెళ్ళావు?" ఎదురుగా నీళ్లలో కేరింతలు కొడుతూ, ఈదుతున్న పల్లీల పిల్లల్ని చూపిస్తూ, "ఆ పిల్లలంతా నీళ్లలో ఆడు కుంటున్నారు. చూడండి" "నీవెప్పుడూ అలా వెళ్ళకూడదురా" ఏమనాలో తోచక. "నిన్ను బీచ్‌కు తీసుకొని రావటం నా బుద్ధి తక్కువ" లెంపలేసుకున్నాడు తండ్రి.

విశ్రేష్ఠురాలై ఆనంద బాష్పాలు రాలుస్తున్న పార్వతి "ఇక ఇంటికి పోదాం పదండి" అంది.

ఇంటికి దారి తీసారు.

* * * *

మరునటి రోజు ఉదయం "అమ్మా! నీడు రాత్రి పందెం వేసి చొక్కాకు పెట్టిన పిన్ను మింగేశాడు" వెక్కి వెక్కి ఏడుస్తూ రమ చెప్పింది.

రాత్రంతా చెబుదామంటే వాడు చెప్పనీయ లేదట. ఉదయం ఇక ఉగ్గబెట్టుకోలేక చెప్పే సింది.

పార్వతి గుండెల్లో రైళ్ళు పరిగెట్టాయి. రాజును ఎత్తుకొని డాక్టరు ప్రకాశరావు దగ్గరికి పరిగెత్తింది. నొక్కగా నొక్క కొడుకుని బ్రతికించమని ప్రాధేయపడింది. ఆయన వాడిని పరీక్షచేసి ఎక్సరేలు తీసి "విప్పుకొన్న పిన్ను చిన్న ప్రేగులలో ఉన్నది. దానికదే క్రిందికి రావచ్చు. ఎక్కడైనా గుచ్చుకుపోతే మాత్రం ఇరవై నాలుగు గంటలలో ఆపరేషను చేసి తీయాలి" అన్నారు.

పార్వతికి ముచ్చెమటలు.

"కంగారు పడకండి, విరోచనం జారీగా అయేందుకు మందిస్తున్నాను. రేపు ఉదయం పడిపోవచ్చు. జాగ్రత్తగా గమనించండి" డాక్టరు సముదాయించి పంపేడు.

పార్వతి ఎన్ని దేముళ్ళకు మొక్కుకుందో, ఏ దేముడో వరమిచ్చాడు. తెల్లవారేసరికి అది బైట పడింది.

వీడిని ఎలా భరించడం?

మరొక రోజు తెల్లవారింది. ఆ రోజు రమ స్కూలుకి సెలవు. ముగ్గురి పిల్లలకి స్నానాలు చేయించి డ్రాయింగు రూమ్‌లో ఆడుకోమని చాపవేసి బొమ్మల్ని ముందు వేసి పార్వతి వంట గదిలోకి వెళ్ళింది.

అర గంటలో రాజు వంట గదిలోకి ప్రత్యక్ష మయ్యాడు. వంకర నవ్వుతో. "బాపురే! ఏమి చేసావురా రాజా!" డ్రాయింగు రూమ్‌లోకి


## బిగ్గెస్ట్ సెక్స్‌బాండ్



ఆంఖే నాయిక రీతూ శివపురి ఆ సినిమా విడుదల కాకముందే సందడి సందడి చేస్తోంది.

ఆమెకు ఎంతటి పల్చటి బట్టలేసుకున్నా రగ్గు కప్పుకున్నంత ఇరిటేటింగ్ ఉంటుందట. ఇప్పుడు పూజాభట్ మాజీ ప్రియుడయిన నీలుతో పబ్లిగ్గా రొమాన్స్ నడుపుతోంది.

ఈమె కనిపిస్తే చాలు... ఎవరికయినా వేడి సెగలు పుట్టాల్సిందేనని బాలీవుడ్‌లో టాక్.





"మమ్మీ...! ప్లీజ్ ప్రొవైడ్ సమ్‌థైన్... మమ్మీ...!!" వీధి తలుపు దగ్గర నిలబడి దున్నపోతులా అరుస్తున్న వాడిని చూస్తూ కయ్ మంటూ యింతెత్తులేచింది లేపాక్షి...

"ఎవడివిరా నువ్వు? దున్నపోతులా అరుస్తూ పైగా నన్ను మమ్మీ అంటావ్... హౌ ఆర్యూ?" కస్సున అరిచింది... అందుకు వాడు కూల్‌గా...

"కాన్వెంట్ ఎడ్యుకేటెడ్ బెగ్గర్‌ని మమ్మీ. ఇంగ్లీషులో అడుక్కుంటున్నాను" అన్నాడు...

లేపాక్షి స్టన్నయి పోయింది!

మూన్, నిజామాబాద్

పరిగెత్తింది తల్లి.

వాళ్ళ నాన్న తెచ్చిన హెచ్.ఎమ్.వి రికార్డు ప్లేయరు ఒక్కో భాగమూ విడి విడిగా పడి వున్నాయి. మూతపొక చోట, చక్రము ఒకచోట, ముల్లుండే వేలు మరొకచోట.

రమ వెక్కి వెక్కి ఏడుస్తోంది.

"నేను... నేనూ... గ్రామఫోను పెట్టడం వచ్చా? అని అడిగానమ్మా... అంతే, వీడు వద్దంటున్నా, వీటన్నిటినీ పీకేసాడమ్మా" రాగం పెంచింది రమ.

పార్వతి రాజాగాడ్ని జబ్బ పట్టుకొని దొడ్లోకి తీసుకొచ్చింది. పంపెంగ తీగను త్రెంచి రాజా గాడి వీపు మీద వాయించింది.

"ఇంట్లోకి రాకు ఇక్కడే ఏడువు" వంట యింట్లోకి పోయి వంట గాబరా గాబరాగా చేసింది.

గంటపోయాక దొడ్లోకి వెళ్ళింది.

గుడ్లమ్మట నీరు కుక్కుకుంటూ ఉండుండి వెక్కి వెక్కి ఏడుస్తున్న రాజాను చూసేసరికి పార్వతికి ఏడుపొచ్చింది. వాణ్ణి దగ్గరకు తీసుకొని "నాన్న గార్కి ఏమని చెప్పుదురా, గ్రామ ఫోనుని ముక్కలు ముక్కలు చేసావు?" అంటూ చొక్కా ఎత్తి వీపు చూసింది. వాతలు తేలిన దెబ్బలు [illegible]త్రమైన వర్మం మీద బాగా కనిపిస్తున్నాయి. ఆ వల భయంతో "రాజూ కొట్టావని తాతయ్యకి చెప్పకే" అంది చెప్పనన్నట్లు తలూపాడు.

ఇంట్లోకి తీసుకెళ్ళి భోజనాలు పెట్టి, పిల్లల్ని జోకొట్టి నిద్ర పుచ్చింది. ఆ రోజు శంకర్ మధ్యాహ్నం భోజనానికి ఎందుకో రాలేదు.

పార్వతి ఒక కునుకు దీసి లేచే సరికి సాయం కాలం ఆయిదు గంటలయింది. వేసవి కాలం పిల్లలకి సాయం కాలం కూడా స్నానం చేయించాలి.

రమకి చేయించి తుడిచి లోపల గౌను వేసు కోమని చెప్పి,

"రాజా రారా, నీకూ స్నానం చేయిస్తాను" అంది.

రాజుగాడు తాతయ్య మంచమెక్కి కబుర్లాడు తున్నాడు. "ఉండవయ్యా మీ చొక్కా నేను తీస్తాను" రెండు చేతులు పైకెత్తాడు. చొక్కా తీయించుకొని వెనక్కు తిరిగిన రాజు వీపు మీద దెబ్బలు తాతయ్య కంట బడ్డాయి.

"ఏమిటయ్యా నీ వీపు మీద యిన్ని దెబ్బలు" దగ్గరకు తీసుకొని వీపు నిమురుతూ అడిగాడు. రాజేమీ చెప్పలేదు. కానీ తాతయ్యకు అర్థమయ్యింది. భోరున ఏడ్వడం ప్రారంభించాడు. రాజు దుఃఖం ఆపుకోలేక.

గుమ్మం దగ్గర పార్వతి గతుక్కుమంది. తనకు కూడా కళ్ళల్లో నీరొచ్చేసింది.

"అది కాదయ్యా, వీడు నన్ను చాలా విసిగించేస్తున్నాడు" రికార్డు ప్లేయర్ని ముక్కలుగా చేసాడని చెప్పింది.

"అబ్బాయికి నేను చెబుతాను లేమ్మా, అయినా వీడిని యింత గట్టిగా కొట్టకమ్మా" "అమ్మని విసిగించకురా" అని వాడికీ చెప్పాడు.

ప్రక్క గదిలోకి వచ్చి పార్వతి కూడా భోరున ఏడ్చింది.

* * * *

పది రోజులు గడిచేసరికి యిక పార్వతి ఒక నిర్ణయానికి వొచ్చేసింది. వీడ్ని యింట్లో భరించటం కష్టమని, అక్షరాభ్యాసం చేయించి, పలకా బలపం సంచిలో పెట్టి భుజానికి తగిలించి స్కూలులో మాట్లాడి "అక్కతో నీవు కూడా బళ్ళోకి పోరా బాబు" పంపింది ఆ రోజు.


"బళ్ళోకి వెళ్ళొస్తే చాక్లెట్లు, కోవా బిళ్ళలు కొనిస్తానని" చెల్లించి పంపేసరికి తల ప్రాణం తోకకి వచ్చింది.

పదిహేను నిముషాలలో అక్కా తమ్ముడు తిరిగి వచ్చేసారు.


"అమ్మా! వీడ్ని స్కూలుకి తీసుకెళ్ళటం నా తరం గాదు. వీడికి దారిలో కాళ్ళు తాకుతున్నాయట, చెమట పడుతుందట, స్కూలుకి రాడట."

"నా ఫస్టు పిరీడు పోయింది. యిప్పుడు వెళితే మాష్టారు నన్ను కొడతారు" ఆ రోజు రమ స్కూలు పోయిందన్న మాట.

తాళ్ళు బాదుదామని వెళ్ళబోతున్న పార్వతికి 'వాడి నవ్వు' అడ్డం వొచ్చింది.




ఎన్‌కౌంటర్



"వాలిని చంపిందెవరురా!" అడిగాడు తెలుగు మాష్టారు.

"శ్రీరాముడు సార్" చెప్పాడు విద్యార్థి.

"ఎలా చంపాడు?"

"ఎన్‌కౌ... సార్"

బదులిచ్చాడు వి...

...ాష్, వనపర్తి

"ఇంకా మూడేళ్ళన్నా నిండలేదు గదమ్మా. అపుడే వాడికి స్కూలేమిటే, కొన్నాళ్ళు ఆడుకోని" గదిలో నుండి వాడి తాతయ్య వకాల్తా.

"మరి వీడిని యింట్లో భరించడం ఎలా," అది పార్వతి సమస్య.

సాయం కాలం "అమ్మా" అంటూ రమ లోపలికి వచ్చింది. "రాజు ఏడి రమా?" అంది తల్లి.

"వీధి గుమ్మం దగ్గర కూర్చొని అల్లం మురబ్బా కావాలని ఏడుస్తున్నాడమ్మా."

గుమ్మం దగ్గరకి వెళ్ళేసరికి అద్దాల పెట్టె తెరచి చిన్న ముక్క యిస్తూ అమ్మా యీ చిన్ని ముక్క అబ్బాయికి యివ్వనిండమ్మా" అన్నాడు అల్లం మురబ్బావాడు. "సరే అలాగే" లోపలికి వెళ్ళి రెండు రూపాయలు నోటు తెచ్చి యిస్తూ "ఎంతయిందో తీసుకో" అంది పార్వతీ. ఎంత చెప్పినా డబ్బు తీసుకోలేదు వాడు.

"వొద్దు తల్లి! నన్ను వూరికే యివ్వనివ్వండి. నాకివ్వాలనిపించింది.

బాబు ముఖంలో మంచి వర్చస్తుంది. ఎంతో పెద్ద వాడౌతాడు తల్లీ, వాడి పెదాల మీద ఆ నవ్వు నేనెక్కడా చూడలేదు తల్లీ."

"ఆ రోజు రాత్రి పార్వతీ పిల్లలు ముగ్గుర్నీ పెరట్లో మంచం మీద వేసుకొని కథలు చెపుతూ ఉంది.

రాజు ఆకాశం వైపు తదేకంగా చూస్తూ "అమ్మా ఆ నక్షత్రం యేమిటి?" అన్నాడు. వీడికెప్పుడూ అటువంటి ప్రశ్నలే.

"అది ధ్రువ నక్షత్రం బాబు."

ఆ చల్లగాలికి పిల్లలంతా నిద్రపోయారు.

అల్లం మురబ్బా వాడి మాటలు గుర్తు కొస్తున్నాయి పార్వతికి.

"బాబు ముఖంలో మంచి వర్చస్సుంది. ఎంతో పెద్దవాడౌతాడు బాబు, వాడి పెదాలమీద నవ్వు..."

వీళ్ళంతా ఎప్పుడు పెద్ద వాళ్ళవుతారు. త్వరగా అయిపోతే బాగుండును.

వెన్నెల కాంతిలో రాజు ముఖం, తదేకంగా... తన చూపే వాడికి ఎక్కడ దిష్టి కొడుతుందో ననుకుంటూ... చూస్తోంది.

వాడు అమాయకంగా నవ్వుతున్నాడు... నిద్రలోనే!

# పెళ్లి సమస్యలో మీనాక్షి శేషాద్రి



దక్షిణాది నుండి ఉత్తరాది కెళ్ళిన నటి మీనాక్షి శేషాద్రి 'అమ్మకూచి' గా అనతి కాలంలోనే పరిశ్రమలో ఖ్యాతి గడించింది. అడిగినా, అడక్కపోయినా తమది శుద్ధ శ్రోత్రియ వంశమనీ చెప్పుకుంటూ వుంటుంది.

ఇవన్నీ శ్రద్ధగా విన్న రాజకుమార్ సంతోషి ఉమాల్ని అమె ప్రేమలోపడి, ఆ ప్రేమను ప్రెస్‌తో కూడా వెల్లడించి అభాసుపాలయిన విషయం తెలిసిందే. పాపం అది 'ఒన్ సైడెడ్ లవ్' గానే మిగిలిపోయింది.

అయితే అయ్యర్ల కుటుంబానికి చెందిన 29 సం.ల మీనాక్షి శేషాద్రికి పెళ్ళి చేయాలన్న తలంపులో తల మునకలవుతున్నారు ఆమె తల్లి తండ్రులు. పెళ్ళి కొడుకులవేటలో మద్రాసుకు చెందిన నీలకాంత్ నాగరత్నం మోడల్, బిజినెస్ మెన్‌గా స్థిరపడిన ఇతన్ని తమ అల్లునిగా చేసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. నీలాకాంత్‌ని వారింట్లో అందరూ 'నీలు' అంటారు. నీలుకి పెళ్ళిపై కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. అందుకని మీనాక్షిని ముందు పెళ్ళి చేసుకుంటానని చెప్పలేదు. ఆరడుగుల మూడంగుళాల నీలు వ్యక్తిత్వంపై మీనాక్షి ఆసక్తి కనబరిచింది. ఇది గమనించిన ఆమె తలి దండ్రులు వీరిద్దరినీ కలిపే ఏర్పాటు చేసారు. మీనాక్షి నృత్య ప్రదర్శనకు నీలుని ఆహ్వానించారు. ప్రదర్శనానంతరం ఒకరినొకరు చూసుకొని తొలిచూపులోనే ప్రేమలో పడిపోయారు. నీలుకి ఇన్నాళ్ళూ పెళ్ళిమీద వున్న అభిప్రాయాల్ని పక్కకు నెట్టేసి ఎంచక్కా మీనాక్షితో ప్రేమ వ్యవహారాన్ని నడిపాడు. ఒకరితో నొకరు గంటల తరబడి ఎస్.టి.డి లో మాట్లాడుకోవడం మొదలేశారు.

మరి ఇంతలో నీలుకి ఏమైందో ఏమో హఠాత్తుగా మీనాక్షితో మాట్లాడడం మానేశాడు. ఫోన్ చేసినా లేడని చెప్పిస్తున్నాడు. చివరకు నీలు చెల్లెలు నీతో మాట్లాడడం మా అన్నకిష్టం లేదని చెప్పేసింది మీనాక్షితో

ఎందుకు మాట్లాడడం మానుకున్నాడో ఇప్పటికీ అంతు పట్టడం లేదు. రాజ్‌కుమార్ సంతోషిది 'ఒన్ సైడ్ లవ్'. అని కూడా చెప్పిందట అతనితో.

ఇప్పుడు అమెరికాలో సెటిలయిన కుర్రాడు



మీనాక్షిని చూసుకోడానికి వస్తున్నాడట.

అయ్యర్ల కుటుంబాల్లో 22 ఏళ్ళకు మించి ఆడపిల్లకు పెళ్ళి కాకుండా వుంచరు. మరి 29 ఏళ్ళు వస్తుంటే గుండెల మీద కుంపటే మరి.

పట్వర్ధన్